క్లుప్తంగా

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామపంచాయతీ పరిధిలో గల గిరిజన తండా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు రూ.నాలుగు లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి మండల అధ్యక్షుడు మహేష్‌నాయిక్, భుక్యా వీరన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిరెడ్డి, సంఘ బంధం లీడర్లు జిల్లేపల్లి సైదమ్మ, మాలోతు అమీనా పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ



మట్టి నమూనాలు సేకరిస్తున్న ఏఓ శ్రీధర్

చిలుకూరు : భూసార పరీక్షల కోసం రైతులు తమ పొలాల్లోని మట్టి నమూనాలను వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి శ్రీధర్ సూచించారు. బుధవారం చిలుకూరు మండలంలోని నారాయణపురం గ్రామంలో పలువురు రైతుల వద్ద నుంచి మట్టి నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, అందుకు అనుగుణంగా ఎరువులు విని యోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న రేవూరి వెంకటాచారి

కోదాదరూరల్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లుకు చెందిన కబీరుదాసు అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి బుధవారం కబీరుదాసుకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు వీరయ్య, కర్లపుడి సాయి, కుడితోటి వెంకటేశ్వర్లు, కర్లపుడి కనకయ్య, కందుల సీతారాములు తదితరులు ఉన్నారు.

నేడు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నడిగూడెం : మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి పాఠశాలలో ఒకటవ సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాదె రామన్నకు నివాళి

గరిడేపల్లి : పీడీఎస్‌యూలో పనిచేసిన బాదె రామన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలు చేశారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనక రావు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ మాజీ సభ్యుడు బాదె రామన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, కామళ్ల శ్రీను, అరుణోదయ జిల్లా కమిటీ సభ్యుడు గండు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ



బియ్యం అందజేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలం పెదవీడుకు చెందిన పూసపాటి నరసింహారావు, రేవతిల చిన్న కుమారుడు రిషిత్ పుట్టిన రోజును పురస్కరించుకుని హుజూర్‌నగర్ పట్టణంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మూడు పేద కుటుంబాలకు బుధవారం 100 కేజీల బియ్యాన్ని ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.నరసింహారావు, జీవన్, రిషిత్, సొసైటీ సభ్యులు ఎస్.శ్రీను, రవీందర్, వి.కృష్ణ, కె.లక్ష్మణ్, బుచ్చిబాబు, శివశంకర్, రమేష్, సంపత్‌కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

- భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



చిలుకూరు : బేతవోలు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమని, రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లేపల్లి నుంచి సోమారం వరకు రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులకు రూ.85 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయించి రైతులకు సాగునీరు అందేలా కృషిచేస్తానన్నారు. అనంతరం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో తనను దేశంలోనే అత్యంత మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డిలను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొనతం చిన వెంకట్‌రెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, చిల్లేపల్లి ఎంపీటీసీ శ్రీలక్ష్మి, పాలకీడు ఎంపీపీ భూక్య గోపాల్, నాయకులు పెండెం శ్రీనివాస్, రంగనాథ్, కట్టా రామారావు, మోతీలాల్, సురేష్‌రెడ్డి, రమాదేవి, వీరయ్య, లచ్చయ్య, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, వైస్ చైర్మన్ రంగారెడ్డి, వల్లపురెడ్డి, మనోజ్ కుమార్, అజయ్, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



మునగాల : గణపవరం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్



నేరేడుచర్ల : రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

గణపవరం రోడ్డు పనులకు శంకుస్థాపన

మునగాల : మండలంలోని కొక్కిరేణి రోడ్డులో అసంపూర్తిగా ఉన్న (గణపవరం రోడ్డు) మునగాల నుంచి గణపవరం వరకు ఐదు కిలోమీటర్లు, కీతవారిగూడెం వద్ద 400 మీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రూ.పదికోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు దేశిరెడ్డి జ్యోతి, కొక్కిరేణి ఎంపీటీసీ సభ్యుడు ఎర్రం శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఆర్ అండ్‌బీ డీఈ పవన్‌కుమార్, ఏఈ సత్యనారాయణ, స్థానిక సీఐ డి.రామకృష్ణారెడ్డి, ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు సకాలంలో పూర్తిచేయాలి

చిలుకూరు : మండల కేంద్రంలోని బేతవోలు క్రాస్ రోడ్డు నుంచి జెర్రిపోతులగూడెం వరకు రూ.16 కోట్లతో చేపట్టిన డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యవంతంగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, ఆర్ అండ్‌బీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మునగాలలో భారీ వర్షం



మునగాలలో జలమయమైన గణపవరం రోడ్డు

మునగాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం సుమారు అర్ధగంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో పలు వీధులు జలమయం అయ్యాయి. వర్షం పడడంతో ఈ సీజన్‌లో సాగు చేపట్టే రైతాంగానికి ఊరటనిచ్చినట్లయింది. మండల కేంద్రంలోని గణపవరం రోడ్డులో మోకాళ్లలోతు నీరు నిలవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

'అర్హులకు అందని ఆరు గ్యారంటీలు'



ఎంపీడీఓ వనజకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేసి అర్హులకు న్యాయం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈమేరకు బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వనజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తప్పుల తడకగా నమోదు చేయడంతో అర్హులకు పథకాలు అందడం లేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా అర్హులకు జీరో విద్యుత్ బిల్ రావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లోకి అధికారులను పంపించి అర్హుల చేత దరఖాస్తులు స్వీకరించాలని అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణరెడ్డి, మీసాల యోహాన్, వెంకటరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ముస్కు శ్రీనివాసరెడ్డి

అనంతగిరి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు అహర్నిశలు పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్రల ద్వారా భారతదేశాన్ని కాపాడేదుకు కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో గునుకుల గోపాల్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, బాబురావు, కిరణ్ రెడ్డి, నెల్లూరి, వినయ్, ఏటుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందజేస్తున్న గంధం సైదులు

మునగాల : మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి సామాజిక కార్యకర్త గంధం సైదులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. మండలానికి రద్దు చేసిన 108 వాహన సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. మునగాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేసి 24 గంటల వైద్య సేవలతో పాటు పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని అన్నారు. మండల కేంద్రంలో మసీద్ ఎదుట అసంపూర్తిగా ఉన్న సర్వీసు రోడ్డు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎర్ర అఖిల్‌కుమార్

నేరేడుచర్ల : పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్న శ్రీచైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన పట్టణ పీడీఎస్‌యూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేకున్నా పాఠశాలలను నడిపిస్తుంటే విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారా అని ప్రశ్నించారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎస్.విజయ్‌రెడ్డి, మహేష్, భార్గవ్, సాయి, నరేష్ రాము తదితరులు ఉన్నారు.

లేబర్ కార్డు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కార్డు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు కోరారు. బుధవారం మండలంలోని చెన్నకేశ్వాపురంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం ఉందని, కుటుంబ సభ్యులలో చిన్నారుల చదువుకు కూడా ఈ కార్డు తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

నడిగూడెం : విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ఉందన్నారు. ఈ విద్యా హక్కు చట్టం దేశంలో కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అమలవుతుందని, పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విద్యా వ్యవస్థను మెరుగుపరచాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు విద్యా శాఖ మంత్రిని నియమించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపులేని పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని, అధిక ఫీజులను వసూలు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు డీఈఓ, డిప్యూటీ డీఈఓ పోస్టులు, విద్యాశాఖలో ఇతర పోస్టులన్నీ పూర్తి స్థాయిలో భర్తీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేడి నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, దామరచర్ల అధ్యక్షుడు రంగ పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

మునగాల : మండలంలోని ఆకుపాముల గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో మరుగుదొడ్ల బిల్లుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు తాళ్లపాక వీరబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆకుపాములలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మరుగుదొడ్ల నిధుల దుర్వినియోగంపై 2011లో గ్రీవెన్స్ డేలో తాను ఫిర్యాదు చేశానని దీంతో అప్పటి కలెక్టర్ విచారణ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఆయన ఎస్‌బీఎం కన్‌సల్టెంట్ ఎన్.నరేందర్‌రెడ్డిని విచారణ అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. సదరు విచారణ అధికారి పలుమార్లు గ్రామపంచాయతీలో పర్యటించి విచారణ చేసినప్పటికీ సరియైన రికార్డులు అందుబాటులో లేవని తెలిపారు. కావున ప్రస్తుతం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హులైన లబ్ధిదారులకు మరుగుదొడ్ల బిల్లులు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కోదాడ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



మునగాల : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 166 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, ఎంపీపీలు మల్లెల రాణి, చుండూరు వెంకటేశ్వరరావు, బండ్ల ప్రశాంతి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

మునగాల : నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ పొందిన 27మంది మహిళలకు బుధవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు దేశిరెడ్డి జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

మునగాల : మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి తెలిపారు. బుధవారం మునగాల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలోని 14 మందికి ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీఓ ఎన్.భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేశిరెడ్డి జ్యోతి, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపీటీసీ సభ్యులు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.



మునగాల : శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



నడిగూడెం : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి కోరారు. బుధవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఇమామ్, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, గుండు శ్రీను, చిల్లంచర్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండల అభివృద్ధి

నడిగూడెం : సమష్టి కృషితోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. బుధవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి నివేదికలను చదివి వి నిపించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, జెడ్పీటీసీ బాణాల కవిత, తహసీల్దార్ హే మామాలిని, ఎంపీడీఓ ఇమామ్, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎ ంపీటీసీ సభ్యులు, అధి కారులు పాల్గొన్నారు.